# జెనటిక్స్



'అరేయ్, అసలు నీ జెనటిక్స్ అంటే ఏమిటిరా ? చంపుతున్నావు—నిక్షేపం లాంటి పిల్లను పెళ్ళిచేసుకొంటా | నన టానికి, జెనటిక్స్ జెనటిక్స్ అంటూ'— కొంచెం విసుగ్గా అన్నాడు బాబాయ్.

బాబాయ్ నాకన్న 5 సంవత్సరాలే పెద్ద. అందుకే మామయ్య తన కూతుర్ని తా కంటగట్టటానికి బాబాయ్‌ను ప్రయోగించాడు;

'జెనటిక్స్ అంటే,—అంటేనా, మరి, తెలుగులో సరియయిన పదంబు దొరుకుట లేదు. తట్టుటలేదు. అది, జన్యుశాస్త్రము, ఊ! జీవపరంపల శాస్త్రము—ఊహూం కాదు. వంశపారంపర్య శాస్త్రంబు, అహా, అవతిమిటంటే...'

'నీ మొఖం' బాబాయ్ విసుగు,

'ఉండు బాబాయ్, నేను ఆ పదాన్ని అనువదించలేక పోయానుగాని నిర్వచిస్తానుగా. మరి తాతయ్య వంకీలజుట్టు నీకుందిగదా, బామ్మ దొప్ప చెవులు నీకొచ్చాయిగదా, అమ్మ సొట్టబుగ్గలు సరోజ కొచ్చాయిగదా, అవ్విధంబుగా, పోలికలు, ఏవంశములో ఎలా ఉంటాయి, పూర్వపు తరాలలోని గుణాలు, ఆకార వికారాదులు ఆతరువాత తరాలకి ఎలా సంక్రమిస్తాయి, వాటి తీరుతెన్నులు,— అలాగే కొన్ని వ్యాధులు, మెల్లకన్ను లాంటి గుణాలు, మొదలగునవన్నీ నేను చదువుకున్న జెనెటిక్స్ శాస్త్రం వివరిస్తుంది. గుక్క తిప్పుకోకుండా గంభీరోపన్యాసంచేసి కాలర్‌గుండీని మెలివేస్తూ వించాని బాబాయిని, నా ఉపన్యాసం విన గలిగిన ఓపికను మెచ్చుకొంటూ, 'ఏమంటావ్' అన్నట్లు చూచాను.

'అదంతా సరేగాని జెనటిక్స్‌గారూ, మరి నీ జెనటిక్స్‌కూ, మే న రి కా ని కి సంబంధ మేమిటండీ ! వివరింపగోర్తాను.' ఎగతాళి స్పష్టంగా కనబడింది ప్రశ్నలో.

'మీరు రక్తస్పర్శ, రక్తసంబంధం లాటి మాటలను వాడతారుగదా! ఒప్పుకుంటారుగదా, మేనరికములవలన రక్తనిష్మరమైన గుణాలు అన్నీ బలహీనమగుతాయి. అసలు జీవపదార్థం నిర్వీర్యమగుతుంది. (బాబాయ్ మొఖంలో విసుగు నీరసం తెప్పిస్తున్నది. అయినా ఉత్సాహంగా మొదలు పెట్టాను.) కొత్త రక్తాల కలయికలవలన క్రొత్తబుద్ధులు, మేధ విస్తరించడంలాంటి ఆరోగ్యకరమైన విశేషాలు జరుగుతాయి. (బాబాయి ముసిముసినవ్వు). అసలు మన రాధాయిగాడ్ని చూడు. వాడెంతటి ఫూల్.' (బాబాయి వికటంగా నవ్వడం ప్రారంభించాడు : నాకు భావోద్రేకం వచ్చేస్తున్నది, వచ్చేసింది. వాడి తమ్ముళ్ళందరికి అన్ని రకాల రోగాలు. ఇదంతా మామయ్య మేనరికం చేసుకోవడంవల్లనేగదా (మా రెండో మామయ్య లెండి.) అసలు మనదేశం పిల్లల్ని చూడు, విదేశీయుల్ని చూడు. అ స లు ఆరోగ్యవంతమైన పిల్లలు, కావాలంటే మేనరికాలు గీనరికాలు చేసుకోగూడదు. అసలు ఆంధ్రదేశంలో......'

'అదంతా నాకు తెలవదు. ఆఖరుసారిగా అడుగుతున్నాను. సీతను చేసుకొంటావా? కోవా?' సీరియస్‌గా అడిగాడు బాబాయ్.

'నేను ఇలా ప్రాతకాలపు ఆచారాల్ని ఆచరించను ఆదరించను' నిశ్చయంగా అన్నాను

'నీ ఖర్మ'.

'అసలు చాలవరకు మొక్కలుగూడ పరపరాగ సంపర్కాన్నే కోరుకొంటాయిగాని...'

నే చెప్పేది వినిపించుకోకుండా మేడమీదకు నాన్నదగ్గరకు వెళ్ళిపోయాడు.

నవ్వుకున్నాను. విజయగర్వంతో 'జై జెనెటిక్స్' అంటూ బజారుకు బయలుదేరాను.

దుర్గాపాన్‌షాప్‌దగ్గర రాజారావు అగుపడ్డాడు. వాడితో పార్కుకెళ్ళి కూర్చున్నా. మాటలమధ్య చిన్నగా సిగ్గుపడుతున్నట్లుగా అన్నాడు. 'వచ్చే ఆగస్టులో నా పెళ్ళట.'

'మరి తెల్పనేమిటా కాబోయే శ్రీమతిగారి దేహానికి కట్నంబెంత? కన్నుల వైశాల్యం ఎంత'.

'కట్నం సంగతి నాకు తెలియదుగాని, కన్నుల వైశాల్యము 2 చదరపు అంగుళములు' అన్నాడు రాజారావు. (వాడు ఇంజనీరులెండి.)

'వ్వాట్! ఆపిల్ల నీకు బాగా తెలుసా'

'ఆఁ! మేనరికం'

'ఆయ్! ప్చ్. జెనటిక్స్ ఒప్పదు.' కొంచెం ఉద్వేగంగా అన్నాను. 'అరేయ్ ఇంజనీరూ, మా శాస్త్రం మీ పెళ్లి కొప్పదుగదా మరి.'

నవ్వుతూ అన్నాడు వాడు. 'జెనటిక్స్ జనార్దనం, అది చిన్నప్పట్నుంచీ అనుకొన్న సంబంధం; అయిన సంబంధం.'

ఇక ఆ డాములు కట్టేవాడికి, డాక్టరుకి నచ్చచెప్పలేనని తెలుసుకొని ఇంటికి బయలుదేరదీశాను. ఫీఫీ ఎక్కడచూచినా ఈ దురాచారమే. ఖండించవలె.

* * *

రాత్రి భోజనాలయిం తర్వాత ఆరు బయట కుర్చీల్లో కూర్చున్నాం. చుక్కలిని చూస్తూ కూర్చున్నాను. బాబాయ్ అమ్మకేదో సంజ్ఞచేయడం లీలగా కనబడింది. అమ్మ మొదలుపెట్టింది. 'శంకరం మామయ్య ఊరు ఒకసారి వెళ్లిరావాలి.'

'ఎందుకు? నేను వెళ్లను' నాగొంతు నాకే కర్కశంగా వినిపించింది.

'ఆ వింతచెట్లు అవీ కొట్టేయించాడుట. వాటి తాలూకు డబ్బు పంపుతానన్నాడు. ఇంకా పంపలేదు. నువ్వెళ్లి తీసుకురా' కొంచెం ఆగి మళ్లీ అన్నది. 'మా అన్నకూతుర్ని నువ్వేం చేసుకో నవసరం లేదులే. డబ్బిప్పుడు అవసరం.'

నేను ఆలోచనలో పడ్డాను. నేనా ఊరు వెళ్లి 10 సంవత్సరాలయింది. మా పొలాలు మామయ్య అజమాయిషీ చేస్తూంటాడని నాకుతెలుసు. నేను ఇంకో విషయం గూడ ఆలోచించాను. నే వెళ్లి నిక్కర్షగా, నిర్మోహమాటంగా నా అభిప్రాయాల్ని వాళ్లతో చెబితే యీమధ్యవర్తుల బెడద తప్పిపోతుంది. ఇవన్నీ ఆలోచించి 'ఊఁ, సరే,' రేపొద్దున వెళతాను' అన్నాను.

సరోజ నవ్వు దాచుకొంది. 'వచ్చేటప్పుడు పదిన్నీ, సాకీ, సీతవిక్కలకు తీసుకొనిరా' అంది. అది మొట్టికాయ తినక తప్పలేదు మరి.

ఆ ఊరు మా ఊరుకు 30 మైళ్ల దూరంలో ఉంది. తెల్లవారుజామున ప్యాసెంజరు రైల్లో రద్దీమధ్య ఒక కాలు ఒకాయన కాలు మీదపెట్టి రెండోకాలు మీద పెట్టాలో తెలియకుండా ఉన్న [illegible]


# ఇది మీకు తెలుసా!

"అభ్యుదయ" ఏజెంటుగా చేరి, నెల కొక రు. 1000/- సంపాదించటం చాలా తేలికైన విషయమని మీకు తెలుసా?
గుంటూరు, విజయవాడ, నర్సరావుపేట, రాజమండ్రిలలో గల "అభ్యుదయ" బ్రాంచి ఆఫీసులలో నెల నెలా జరిగే చిట్ లలో సభ్యులను చేర్పటం ద్వారా ఇది సాధ్యము; చాలా తేలిక గూడా.

ఇందుకు మీకు కావలసిన అర్హతలు: పలుకుబడి, ఆసక్తి మరియు ఉత్సాహము.

**స్త్రీలు, పురుషులు — ఇరువురూ ఇందుకు అర్హులే!**

వివరాలకు: మేనేజర్ (డెవలప్‌మెంట్ సెక్షన్)

అభ్యుదయ ఫైనాన్స్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్
(ఫైనాన్సియర్స్ అండ్ చిట్ ఫండ్ ప్రమోటర్స్)
చుండూరువారి ప్యాలెస్. గుంటూరు-3.

కోడ్ 1377

# జెనటిక్స్

ఇంతలో కిటికీలోంచి స్టేషనుకొచ్చిన వరోజ వెక్కిరింతమొఖం కనబడింది. రైలు దిగేద్దామనుకున్నాను. రైలు బయలుదేరింది. ఆ ముప్ఫైమైళ్ళ అతి సుతారంగా ప్రయాణంచేసి 9 గంటలప్రాంతంలో ఆ ఊరు (అది ఊరా!) చేరింది రైలు. నిశ్శబ్దంగాఉన్న ఆ స్టేషనులో నాతోపాటు మరి యిద్దరు దిగారు, బెణికినకాళ్ళను నలిగిన చేతులను సరిజేసుకొంటూ నా బాగ్ తీసుకొని బయలుదేరాను (గ్రామం స్టేషన్‌కు పావుమైలుదూరంలో ఉంది. ఆలోచిస్తూ ఎదురుగాఉన్న కాలిబాటమీద నడుస్తున్నాను. మామయ్యకు మొత్తం నలుగురు సంతానం. సీతగాక ఇంకో ఇద్దరాడపిల్లలు, ఆ తర్వాత శేషగిరిగాడు.

ఊరు కొద్దిగా మారింది. గుడిసెల్లో హోటళ్ళు, రెండుమూడు డాబాయిళ్ళు, దర్జీకొట్లు వెలిశాయి. నన్నందరు జూలో చూసినట్లు చూస్తున్నారు. సిగ్గవేసింది. ప్రక్కనున్న కొట్లో ఏదో కొంటున్న శేషగిరిగాడు చూసి పరిగెత్తుకుంటూవచ్చి, ఏం బావా రైలిప్పుడే వచ్చిందా, పదపద అంటూ నా బాగ్ తీసుకొని పరిగెత్తుకుంటూ పోబోయి వెనక్కొచ్చి 'మవిల్లు తెలుసా' అనడిగి వెంటనే దూసుకుపోయాడు బాణంలాగ—ఇంట్లో చెప్పడానికి కాబోలు.

మరో రెండు నిముషాలకే నేను వాళ్ళ యింటి ముందున్నాను. అత్తయ్యా పిల్లలూ అంతా వసారాలో ఎదురుచూస్తున్నారు. 'రా జనార్దనం రా' అంటూ ఆహ్వానించింది. గబగబా మెట్లెక్కబోతుంటే క్రిందుగాఉన్న ఆ వసారాతప్పు నా తలను పరామర్శించింది. ఓ అజ్ఞాతమైన గొంతు తలూకు కిసుక్కు శబ్దం. అక్కడే ఒక మంచం వాల్చిఉంది కూర్చున్నాను. ఇంతలో ఓ పిల్ల చెంబెడునీళ్ళు తెచ్చి ప్రక్కనుంచి బోలెడు సిగ్గుపడింది!

'ఏం సీతా బాగున్నావా' పరామర్శించాను.

ఆ పిల్ల సిగ్గుపడుతూనే కిసుక్కుమంది. నా ఒళ్ళు మండింది.

'నేను రాజ్యాన్ని బావా' మళ్ళీ నవ్వబోయి తల్లి బెదిరింపుతో ఆగింది. 'సీత లోపలుంది'

అయ్యో, నా తప్పు హిమాలయ పర్వతమంతటిది.

'కానులే మే మెక్కడ గుర్తున్నాము నీకు. నీవు పట్నంవాడివి మరి. అన్నట్లు హైదరాబాదులోనే గదూ నీ ఉద్యోగం' విష్కారం అతిగా ధ్వనించలేదు.

'అవును' నీర్సంగా అన్నాను.

అత్తయ్య ఇంకొన్ని కుశలప్రశ్నలు వేసిన అనంతరం 'కాఫీ తెస్తానుండు' అంటూ లోపలికి పోయింది.

'అమ్మయ్య' అనుకొన్నాను. నాచుట్టూ పిల్లలు మూగారు. శేషగిరీ ఏం చదువుతున్నావురా'

'తొమ్మిది'

'నీవు రాజ్యం'

'పద్దోది' నవ్వాగేటట్లు లేదు ఆఅమ్మాయికి. నా గొట్టం ప్యాంటు కారణమై యుండనోపునా!

'సీతే?' ఆ అమ్మాయిపేరు నాకు తెలువదు నోట్లో వేలేసుకొని, పరికిణీ ఎగదోపుకుంటూ ఇంట్లోకి పారిపోయింది.

రాజ్యం పెద్దగా 'హి హి హి' అంది.

అప్రయత్నంగా ప్రక్కకు తిరిగిన నాకు కిటికీతలుపు సందునుండి ఒక కాటుకకన్ను స్పష్టంగా కనబడింది. వెంటనే అది అదృశ్యమైంది. గాభరాగా 'మెండల్'ని తలుచుకొన్నాను. (మెండల్ జెనటిక్స్‌శాస్త్ర మూలపురుషుడు లెండి)

ఇంతలో అత్తయ్య 'సీతా యీ కాఫీ మీ బావకివ్వు' అంది.

'డాబ్జాన్స్కీ, డాబ్జాన్స్కీ' అనుకొంటుండగా రాజ్యం గబుక్కున లోపలికిపోయి తెచ్చి యిచ్చింది. ఈ పిల్ల నవ్వకుండా ఉండలేదా అని ఆలోచిస్తూ త్రాగుతుంటే గాంగ్రడుమని శబ్దంవచ్చింది. ఉలిక్కిపడ్డందుకు తెల్లని ప్యాంటుకు నల్లని కాఫీమరకలు అది ఎద్దురంకే. ఈసారి పిల్లలందరూ కోరస్‌గా నవ్వారు. ఆ తర్వాత అజ్ఞాతవ్యక్తి తాలూకు కిసుక్కు.

ఇంతలో అత్తయ్య 'స్నానానికిరా జనార్దనం' అన్నది. నా బాగ్‌కోసం అటూ ఇటూ చూసి, ఇందాక కన్పించిన గదితలుపు దగ్గర దాన్ని కనుగొన్నాను. తువాళ్ళ తీసుకోగానే మళ్ళీ బాగ్‌కోసం చూస్తే అది అదృశ్యం. వంటయింటివైపు బయలుదేరుతుండగా ఆ తలుపు దగ్గర ఒక నీలం పరికిణీ తాలూకు జరీ అంచు గబా గబా ప్రక్కకు జరిగిపోయింది. ఇక లాభంలేదని మనిషిలోఉండే X, Y క్రోమోజోముల గురించి ఆలోచిస్తున్నట్లనుకొని దొడ్లోకి వెళ్ళాను.

స్నానంచేసి వాకిట్లోకొచ్చి బట్టలు కట్టుకుందా మంటే సంచీలేదు. అత్తయ్యను పిలుద్దామనుకొంటుండగా వెనక బల్లమీద చప్పుడు. వెనక్కు తిరిగేసరికి నా ఆకుపచ్చ చేతిసంచి 'హలో' అంది. లల్చీ పైజమా తీసుకొని దస్తీకోసంమళ్ళీ సంచివైపు తిరిగేసరికి అదృశ్యం ఈ మధ్యనే చూసిన హీరో అదృశ్యమైపోయి గమ్మత్తులుచేసే చిత్రం గుర్తొచ్చింది.

మధ్యాహ్నమవుతుండగా మామయ్య వచ్చాడు. కుశలప్రశ్నలు. నే వచ్చిన పని గూడ చెప్పాను. మూడుగంటలకు నిద్ర పట్టింది. లేచేసరికి 5 గంటలు. 'అయ్యో ఎంత సేపు నిద్రబోయాను' అనుకుంటూ లోపలికి పోబోయేసరికి చిన్నగా మాటలు




**ఏజెంట్లు కావలెను**

వెలకు రు. 500 మీదగాని లేక ఆకర్షణీయ మైన కమిషన్‌పైనగాని అర్హ్టిఫిషియల్ సిల్కు చీరలు. టెరిలిన్ షర్టులు, పాంటుగుడ్డలు, స్టెయిన్ లెస్ స్టీలు పాత్రలు వగైరాలకు ఆర్డర్లు పొందుటకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. మా ఉచిత షరతుల కాపీలకు పూర్తి చిరునామాతో కాంపిల్సుకు వ్రాయండి.

Arvind Agencies (A.P.T. 44)
P. O. Box 1408, Delhi—6.

**వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్**



రు. 285/— వెలగల ప్రపంచ ప్రఖ్యాత "నేషనల్ డీలక్స్" త్రీ బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించి పొందండి. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపబడును. నేడే వ్రాయండి


IMPEX INDIA (WAP)
P. B. 1045, DELHI—6.

**ఎలక్ట్రిక్ & రేడియో**
**ఇంజనీరింగ్ కోర్సు**

ఎలక్ట్రికల్ • ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.

**ఇండియాలో ఇదే మొదటిది**



35mm హోమ్ సినీ ప్రొజెక్టర్, ఇంటిలోనే ఆసక్తి సినిమా చూచి ఆనందించండి. టార్చి లేక ఎలక్ట్రిసిటీతో, చీకటి గదిలోనే స్క్రీన్‌మీద మీరు కోరే చిత్రముల కదలిక చూడ వచ్చును. నిండుగా వాని నటన, నాట్యము సినిమా హాల్లో చూచేట్లు వుండును. స్పెషల్ క్వాలిటీ రు. 40. ఒక ఫిలిం రీలు ఉచితం. అదనపు ఫిలిం మీటరు ఖరీదు రు. 1/–

SUPER SALES (40)
P. B. 1105, Delhi.

# జెనటిక్స్

వినబడుతున్నాయి.

'ఆ వాకిట్లో పడుకొన్నాయన ఎవరే సీతా.'

'మాబావ' ఎంత గర్వం ధ్వనించింది.

'ఏం చేస్తాడు'

'హైద్రాబాదులో లెక్చరరుద్యోగం'

'ఈయన్నేనా నువ్వు పెళ్లిచేసుకొనేది.

నా గుండె 'క్రోమోజోమ్స్, క్రోమో జోమ్స్' అంటూ కొట్టుకుంటున్నది.

సన్నగా వినపడింది. 'ఊ' గొంతులో కొద్దిగా తన్మయత్వం.

నేను ధర్మసందేహంలో పడ్డా. సీత సన్నారాధిస్తున్నది.

నాకో గమ్మత్తు చేద్దామనిపించింది. గబాగబా లోపలికి వెళ్లాను. నన్ను చూసి వాళ్లిద్దరూ కంగారుగా లేచి నిలబడ్డారు. సీతను గుర్తుపట్టాను. పరికిణీలసీత ఎంత పెద్దదైంది. ఆడవాళ్లంత తొందరగా ఎదిగిపోతారు. అప్పుడు సీతని చూస్తే వెన్నెలరూపం ధరించిందా అనిపించింది. కాశ్మీరదేశపు సౌందర్యం కన్పించిందా అనిపించింది. ఇంద్రధనస్సు జ్ఞాపకం వచ్చింది. గాలికి ఊగుతున్న పచ్చని వరి చేలు గుర్తుకొచ్చాయి. (సినిమాలో చూసినవే.) అప్పుడు 'మెండల్ని' మర్చిపోయాను. 'డాబ్జాన్‌స్కీ ఇప్పుడే వస్తా'నంటూ వెళ్లి పోయాడు నా బుర్రలోంచి. ఆ వచ్చిన సీత రెండు 8 వంకర్లు తిరిగి, బొమ్మిడో వంకరకు గుమ్మం చేరుకొని, 'నే వెళ్తున్నా సీతా' అంటూ వెళ్లిపోయింది.

'అత్తయ్యా వాళ్లేరి?' ధైర్యంచేసి ప్రశ్నించాను.

'రామనాథంగారింటికివెళ్లింది' కంఠంలో మర్యాద ఉంది. ఆమె కాలిబొటనవేలితో లేపిన మట్టిబెడ్డ నా కాలిముందు పడింది. ఆమెను ఇబ్బందిపెట్టడం ఇష్టంలేక 'స్నానం చేస్తాను' అన్నాను.

నేను దొడ్లోకి వెళ్లి మొఖం కడుక్కుంటుండగా సబ్బు తెచ్చింది. ఆ తర్వాత తువ్వాలందించింది. 'ప్రొద్దుటి అదృశ్యవ్యక్తివి నీవేనా' వహీదారహ్మాన్‌లాగ సిగ్గుపడింది.

మళ్లీ పులకమంచం. 'ఇదుగో బావా, కాఫీ'. కాఫీ తియ్యగా ఉంది. కాఫీకన్నా 'బావా' అన్న పిలుపేనేమో.

'నువ్వుహెచ్‌యస్‌సీ ప్యాసయ్యావుగదూ.'

'ఊ' వన్నింది.

'ప్రొద్దుట్నించి చాలా సిగ్గుపడ్తున్నట్టుందే.'

ఈసారి నిజంగా సిగ్గుపడింది.

'రాత్రుళ్లే నేనుకున్నావుగా'

'సారీ' అన్నాను. 'నువ్వు చాలా మారి పోయావుగదా.'

సన్నగా నవ్వింది. డాబ్జాన్‌స్కీ వచ్చి' ఆమె పొట్టబుగ్గలు 'డామినెంట్ క్యారెక్టరు' అన్నాడు.

ఇంతలో అత్తయ్యవాళ్లొచ్చారు.

ఆ ఊళ్లో నాలుగు రోజులున్నాను. మామయ్య డబ్బు తెచ్చాడు. మర్నాడే వెళ్దామనుకొంటున్నాను. అప్పుడు జెనటిక్స్‌ను గూర్చిన భావోద్రేకం నాలో లేదు. సీతా నేను చిక్కుడుపందిళ్లలోనూ, చిలకలగూటాలలోనూ ఉండాల్సింది లేని ఆలోచిస్తున్నాను. నిన్న మామయ్యా వాళ్లు మెల్లకువగా అడిగినపుడు 'మనస్ఫూర్తిగా' ఊకొట్టాను.

సాయంత్రం అయిదు గంటలయింది. శేషగిరి పరిగెత్తుకుంటూ వచ్చి, 'నీవు రేపెళ్లిపోతున్నావుగదా. మరి ప్రొద్దు ఊళ్లో మళ్లీశ్వరి వచ్చింది పోదామా' అన్నాడు.

సాయంత్రం బండిలో మూడుమైళ్ళున్న ఆ ఊరు బయలుదేరాము. సినిమా యిదివరకు చూడకపోవడంవల్ల అద్భుతంగా ఉంది. సినిమా చూస్తున్నంతసేపూ నామనసులో పల్లెలనూరి ఊగాయి. కారణం సీతకూడ సినిమాకు రావడమే.

సీతకు పాటలు వచ్చునట. వచ్చేటప్పుడు పచ్చటి చేల మధ్య దారిలో పుచ్చపువ్వులాంటి వెన్నెల వెలుగులో 'ఎంత వారలైన కాంతదాసులే...' పాడింది. 'కాంత దాసులేగదా' అన్నప్పుడు నావైపు చూచేది, నేను ముక్కలేని చూచేను.

మర్నాడు రాత్రి నా ప్రయాణం రైలు వచ్చింది. స్టేషన్‌లో శేషగిరి, మామయ్యా వాళ్లు వెనకకు పోతున్నారు సీత వాళ్లకు టాటా చెబుతుంది. 'మళ్లీ తొందరగా రా సీతా' అని మామయ్య అంటున్నాడు. సీత నావైపు చూసింది.

ఆ నిర్గమనిశీథిలో రైలుచక్రాలు 'టక టక జెనటిక్స్' టక జెనటిక్స్ జెనటిక్స్' అంటూ శబ్దంచేస్తూ నావైపు ప్రయాణం చేస్తున్నాయి. ●